


# అదృష్టవంతురాలు

మూడు రోజులుగా ఎండలు మరీ ముదిరిపోయాయి మంగలంలో వేసి వేయించినట్లు మనుషులు వేగిపోతున్నారు వయసు మళ్ళిన ముసలివాళ్ళు ప్రాణాలు కడంటిపోయి విలవిల్లాడిపోతున్నారు కావలసిన వాళ్ళుండి, కావలసినంత డబ్బున్నవాళ్ళు ఆపసోపాలు పడుతున్నా క్షేమంగా రోజులు గడిపేస్తున్నారు

పొద్దుట నుండి మూసిన కన్ను తెరవలేదు తులసమ్మ ఆమె లేచిందా లేదా, వాకిలి తలుపులు తెరిచిందా లేదా అని పట్టించుకునే దగ్గర వాళ్ళెవరూ ఆమెకు లేరు ఆ రోజు తులసమ్మ మగతగా పడుకునివుంది. అది పూర్తి నిద్రా కాదు మెలకువా కాదు ఎప్పటివో జ్ఞాపకాలు, ఏనాటివో అనుభూతులు దారాలు దారాలుగా చిక్కులుపడి పొగుతున్నాయి.

తులసీ, నువ్వు అదృష్టవంతురాలవే. నీ అదృష్టం వల్లనే ఈ సంబంధం కుదిరింది బోలెడంత ఆస్తి, పెద్ద యిల్లూ, వాకిలీ, పనివాళ్ళూ, పాలేర్లూ జాగ్రత్తగా మసులుకో. లేనిపోని ఆలోచనలు పెట్టుకోకు. కడుపునిండా తిండి, కంటినిండా నిద్ర, ఒంటినిండా బట్టా యివే మనిషికి ముఖ్యం

డెబ్బై ఆరేళ్ళ ముసలి తులసమ్మ చెవిలో ఎప్పటివో మాటలు మళ్ళీ ఈ రోజు స్పష్టంగా – ఆమె కుక్కిమంచంలో మరోపక్కకు వొత్తిగిలి పడుకుంది 'అదృష్టం' అనే మాటకి ఆమెకి ఆనాడూ, ఈనాడూ అర్థం తెలియలేదు అదృష్టం అంటే ఏమిటి? ఏమో ఆమె ఏ అదృష్టం కోసం ఎదురు చూడటంలేదు రావులమ్మ వచ్చి నాలుగు రోజులైంది కొనుక్కున్న కిలో బియ్యం అయిపోయాయి ఓపికున్నా లేకపోయినా యింత వుడకేసుకుని తినక తప్పటంలేదు. చచ్చిపోయే వరకు బ్రతకకా తప్పటంలేదు

బలవంతంగా కళ్ళు తెరిచి చూసింది మూసిన కిటికీ రెక్కల సందుల్లోంచి ఎంద మెరుస్తోంది బలమంతా కూడదీసుకుని లేచి గది తలుపు గడియతీసి, తూలుతూ మళ్ళీ మంచంలో కూలబడింది గుమ్మంలో కరివేపచెట్టు మందంగా గాలికి కదిలింది కిర్రుమని తలుపులు వాటికవే తెరుచుకున్నాయి.

తులసమ్మ లోలోపల ఆలోచిస్తోంది విషాదంగా నవ్వుకుంటోంది గుడ్డిలో మెల్ల తన అదృష్టం అంటే ఈ కరివేప చెట్టే కడుపారా కని పెంచిన బిడ్డ తనకి దక్కి, తనని పోషించకపోయినా చేతులారా నాటి, నీళ్ళు పోసి కంటికి రెప్పలా కాపాడుకొన్న ఈ చెట్టు యిప్పుడు తనకి గుప్పెడు మెతుకులు పెడుతోంది.

ఈ రోజు తులసమ్మ కేం బాగాలేదు చచ్చిపోతానేమో ననే ఊహ ఆమెకి భయం కలిగించటంలేదు ఊరటగావుంది

ఎప్పుడో పదహారేళ్ళ పిల్లగా ఆ యింట్లో అడుగు పెడుతున్న సమయంలో మేనత్త అన్న మాటలు మళ్ళీమళ్ళీ గుర్తుకొస్తున్నాయి

తను అదృష్టవంతురా లనుకున్న మేనత్త, తన అదృష్టం చూడకుండానే కన్నుమూసింది

తులసమ్మకి గతించిన బతుకు బొమ్మల పటాలు కళ్ళముందు కదులుతున్నాయి

* * *

ఏడుగురు మగపిల్లలు తర్వాత ఎనిమిదో పిల్ల తులసి ఆ తర్వాత మరో ముగ్గురు ఆడపిల్లల్ని కని, ఆఖరి పిల్లని కంటూ పురిట్లోనే చచ్చిపోయింది తల్లి అప్పటికి తులసి పదేళ్ళపిల్ల ఇంటినిండా పిల్లలు. పండే గింజలు పట్టుమని పాతిక బస్తాలు లేవు

అప్పుడే మాణిక్యం ఆ కుటుంబాన్ని ఆదుకుంది మాణిక్యం తులసికి మేనత్త మొగుడుపోయి అన్నగారి పంచలో కాలం వెళ్ళదీస్తున్న మాణిక్యం మీద మొత్తం భారం పడింది

మాణిక్యం తులసి పెళ్ళి గురించి కంగారుపడటం మొదలెట్టింది నాలుగు మెతుకులు తిని, నీడ పట్టున పడుండే వసతి తులసికి కలగాలని మాణిక్యం తహతహలాడింది.

పన్నెండో ఏట తులసి మెడలో తాళి కట్టాడు బసవయ్య పెళ్ళికొడుకుని చూసి అంతా

ఇంద్రగంటి జానకీబాల

మనసులో నే ముక్కు మీద వేలేసుకున్నారు. అయితే అతని వెనకవున్న అన్ని, వాళ్ళ నోరు మెదపకుండా చేసింది.

పొట్టిగా, గున్నలా వున్న బసవయ్య వెర్రిచూపులు, గ్రహణం బొర్రెముక్కు, ఎప్పుడూ కారే చొంగ, అంత చిన్న పిల్లయినా తులసి వెక్కి వెక్కి ఏడ్చింది.

బుట్ట లో లకులు, పట్టు పరికిణీలు, జడగంటలు, జిగినీగొలుసు చూసి అంతలో నే మురిసిపోయి ఏడుపు మర్చిపోయింది.

పదిహేనేళ్ళు నిండే వరకు తులసి పెద్దమనిషి కాకపోయేసరికి అత్తవారికి అనుమాన మొచ్చింది. అత్తగారి తమ్ముడు నరహరి యింటిమీద కొచ్చి నానా మాటలూ అన్నాడు.

మాణిక్యం అతని కాళ్ళు పట్టుకుంది. పిల్లని చూపించి, తాము అబద్ధ మాడటంలేదని మొత్తుకుంది.

"అబద్ధం ఆడారంటే అరనిముషంలో అడడాక్టరుని తీసుకొచ్చి పరీక్షచేయించి అల్లరిచేస్తానని బెదిరించి వెళ్ళిపోయాడు నరహరి. అప్పటికే జ్ఞానం తెలిసిన తుల సి మనసులో కుళ్ళికుళ్ళి ఏడ్చింది.

మరొక నెల్లాళ్ళకి అందరి మనసులు తెరిపిన పడ్డాయి. ఘనంగా సంబరం జరిపించార అత్తారు. ఆర్భాటంగా సారెలు, చీరలు తెచ్చారు. నగలూ పెట్టారు. తులసి అపరంజి బొమ్మలా అంత ఎత్తున మెరిసిపోతుంటే అందరూ ఆనందపడ్డారు.

వారం తిరక్కుండా అన్ని కార్యాలు చేసి అత్తారింటికి తీసుకుపోవడానికి ముహూర్తాలు పెట్టారు.

* * *

తులసిని అందంగా ముస్తాబుచేసిన పక్కింటి వంటు ముత్తముదువు కూర్చోబెట్టి ఏవో రహస్యంగా చెప్పింది. భర్తే దైవమనీ, అత నేం చెప్పినా వినాలనీ, అత నేం చేసినా పెదవి విప్పి మాట్లాడ కూడదనీ. బాధ కలిగినా మౌనంగా భరించా లని, అతన్ని చీదరించుకో కూడదని – ఇలా ఎన్నో చెప్పింది. తులసి అన్నీ ఓపికగా వింది. ఆమె మనసు మొద్దుబారిపోయింది.

ఆమెని గదిలోకి పంపించి అమ్మలక్కలు ఎవరిదారిన వారు వెళ్ళిపోయారు. అత్తగారు. బంధువులు మండువాలో పడుకున్నారు.

తులసి గదిలోకి వెళ్ళేసరికి బసవయ్య అక్కడున్న అరిసెలు, సున్ని వుండలు తింటున్నాడు. ఆ మొదటి చూపు, ఆ దృశ్యం ఆమె మనసులో బలమైన ముద్రపడింది. అతను దీక్షగా అన్నీ తింటున్నాడు గానీ, ఆమె రాకను గమనించలేదు. తినేసి, మంచినీళ్ళు, పాలు తాగేసి, తులసివైపు చూసి ఓ వెకిలి నవ్వు నవ్వి తనదారిన తాను పడుకున్నాడు. అరగంటలో గురక వినిపించింది. పక్కింటి పిన్నిగారు చెప్పినట్టేమి జరగకపోవడంతో తులసికి విశ్రాంతిగా అనిపించింది. ఆమె స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకుంది. ఆమె చాప పరచుకుని నిద్రపోయింది.

తులసి జీవితం సాఫీగా సాగిపోతోంది. బసవయ్య ఎప్పుడూ ఆమె వంటిమీద చెయ్యి వెయ్యలేదు. అతనికి తెలిసినవి రెండే విషయాలు. ఒకటి తిండి. రెండు నిద్ర.

తులసికి విశ్రాంతిగా భోజనం చెయ్యడం, కంటినిండా నిద్రపోవడం దిన చర్య అయిపోయింది. వంటినిండా నగలు పెట్టుకోవడం, పట్టుచీరలు కట్టుకోవడం అలవాటుగా మారిపోయిది.

అప్పుడప్పుడు వచ్చిన పుట్టింటివారు తులసి అదృష్టాన్ని వేయి కళ్ళతో చూసి ఆనందించి వెళ్ళిపోయేవారు. వారి దృష్టిలో ఆమెంతో అదృష్టవంతురాలు.

అంతా కలిసి ఆ పెద్ద యింట్లో ఆరుగురు మనుషులు. తులసి, బసవయ్య అత్తగారు, వంటమనిషి, పనిమనిషి, పాలేరు.

అందరూ తులసికి అడుగులకి మడుగులొత్తేవారే. ఆ యింటికి ఆమె మకుటంలేని మహారాణి.

ఆ రోజు –

కను చీకటిపడేవేళ పదేళ్ళ రావులమ్మ కరివేప మొక్క తెచ్చింది. "అమ్మగారూ! కావాలన్నారంటగా – ఇదిగో తెచ్చా" అంటూ ఆ రావులమ్మకి తుల సంతో వల్లమాలిన మోజు.

తులసి ఆ మొక్కకి తనే బోదె తవ్వి జాగ్రత్తగా నాటింది. నీళ్ళు పోసింది. ఆమె అలా దొడ్డినిండా ఎన్నో మొక్కలు నాటింది. రోజు నీళ్ళు పోస్తూనే వుంటుంది.

మట్టి చేతులు కడుక్కుంటుంటే గుమ్మంలో బండి ఆగింది. తులసి ఆశగా అటుచూసింది. ఆమె ఆశ ఒక్కటే. అది తన పుట్టింటివా రెవరైనా తనని చూడటాని కొస్తా రేమోనని – కానీ ఆమె ఆశ నిరాశే అయింది. బండి దిగిన వా రెవరో – అయితే బండి దిగిన ఆజానుబాహుడు తులసిని చూసి అవాక్కయి అక్కడే నిలబడిపోయాడు. ఆవేళ పూర్ణిమ. పలచగా అప్పటికే వెన్నెల పరచుకుంది. ఆ వెలుగులో వెన్నెల బొమ్మ కదిలినట్టు భ్రమ కలగిం దతనికి. అతను తనవంక కన్నార్పకుండా చూడటంతో తులసి గుండె ఝల్లుమంది. ఒక్క పరుగున యింట్లోకి దూరింది అప్పుడే బయటకొచ్చిన అత్తగారు గుమ్మంలో తమ్ముడ్ని చూసి –

"ఎవరూ! నరహరి నువ్వా? ఎప్పు డ్రావడం? అంతా బాగున్నారా?" అంది.

"ఆ.... బాగున్నారుగానీ – ఆ పిల్లెవరు?" అన్నాడు యింకా ఆశ్చర్యం నుండి తేరుకోకుండా.

ఆమె నవ్వి "ఇంకెవర్రా మన బసవయ్య పెళ్ళాం అంది.

అతని దృష్టి తులసిమీదే నిలబడిపోయింది.

"బాగా ఎదిగిపోయింది. నేను చూసినప్పు డిలా లేదు" అన్నాడు.

"మ రప్పుడు చిన్నపిల్ల! ఇప్పుడు పెద్ద దయిందిగా" అందామె అక్కడే నవారు మంచం వాలుస్తూ.

నరహరి చూపులు తులసి కెంతో భయం కలిగించాయి. ఏదో తెలియని తత్తరపాటు ఆమె నెటూ నిలవనీయలేదు.

వంటామె నలుగురికీ వేడిగా అన్నాలు వడ్డించింది. అక్కా తమ్ముళ్ళు ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ తింటున్నారు. బసవయ్య మాత్రం చప్పుడుచేస్తూ, లొట్టలేస్తూ, ఎగపీలుస్తూ

## పన్నెండో భారత అంతర్జాతీయ చలన చిత్రోత్సవం

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలను న్యూఢిల్లీలోని సిరిఫోర్ట్‌లో 1989 జనవరి 10 న ముఖ్య అతిధి శ్రీ ఎల్. వి. ప్రసాద్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఫొటో లో శ్రీ ఎల్. వి. ప్రసాద్‌తో పాటు సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్, ప్రముఖ నటి శ్రీమతి డింపుల్ కపాడియా కూడ ఉన్నారు.



తింటున్నాడు నిశ్శబ్దంగా నాలుగు మెతుకులు తిని బయటపడింది తులసి

దొడ్లో మంచాలమీద తెల్లటి దుప్పట్లు వేసి పాలేరు వెళ్ళిపోయాడు.

తులసి తన మంచంమీద వాలిపోయింది. ఆమెలో ఏదో. నిస్సత్తువా, అలజడి చోటుచేసుకున్నాయి. గట్టిగా కళ్ళు మూసుకుని నిద్రకుపక్రమించింది. అయితే ఆమె అంతరాంతరాలలో ఏదో ఊహ, ఏదో శంక పీడిస్తూనేవుంది. చల్లని వెన్నెల్లో తులసి మెల్లగా నిద్రలోకి జారుకుంది

ఆమె ఉలిక్కిపడి లేచింది అనుకున్నంతా అయింది నరహరి ఆమె పక్కలో చేరి ఆమెని గట్టిగా వాటేసుకున్నాడు ఆమె గిజగిజ కొట్టుకుంది. కానీ కలువకాడ లాంటి ఆమె శరీరం అతని బలం ముందేం ఆగగలదు? ఆమె భయంతో, అసహ్యంతో అరుద్దామని అత్రుతగా పక్కకి తిరిగి చూసింది తను పడుకున్నప్పుడు వున్న నాలుగు మంచాలికీ యిప్పుడు రెండే వున్నాయి అత్తగారూ, భర్తా మండువాలో కెళ్ళి తలుపేసుకుని పడుకున్నారని గ్రహించటాని కామెకి ఒక్కనిముషం పట్టలేదు ఆమె శక్తికిమించి పెనుగులాడుతూనేవుంది

చుట్టూ చెట్లూ చేమలు – పైన చంద్రుడు – కింద భూమీ

అంతకుమించి అక్కడ తనని రక్షించే వా రెవరూ లేరనీ, ఆ ఘోర్యానికి సాక్ష్యాలూ లేవని గ్రహించిన తులసిలో దుఃఖం పొంగింది నిస్సత్తువ ఆవహించింది

అత నామెని విసురుగా మంచంమీద అదిమిపెట్టి "నీ లాంటి వెర్రిదాన్ని ఎక్కడా చూడలేదు" అన్నాడు

అప్పటికే శరీరం ప్రతిఘటించటానికి సహకరించటం లేదని ఆమె గ్రహించింది

ఆ విధంగా తులసి శోభనం ఆరుబయట వెన్నెల్లో పరపురుషుడితో అయిపోయింది.

తెల్లారి లేస్తూనే అత్తగారి ముఖం చూడటానికెంతో భయపడింది. తలారా స్నానంచేసి దేవుడిముందు కూర్చుని కళ్ళనీళ్ళు పెట్టుకుంది

నరహరి మాత్రం మరింత దర్జాగా యిల్లంతా కలియతిరిగాడు.

మధ్యాహ్నం ఎండవేళ అత్తగారు తులసిని పిలిచి

## అదృష్టవంతురాలు

నెమ్మదిగా చెప్పింది "నరహరి మనవాడే. నువ్వు మరీ తప్పించుకుతిరక్కు" అని. తులసి అయోమయంగా చూసింది.

అత్తగారు ఎటో చూస్తూ "నువ్వుమాత్రం ఉప్పు, కారం తినటంలేదూ! నా కొడు కెందుకూ పనికిరాడని నాకూ తెలుసు. ఉన్నంతలో నువ్వు అదృష్టవంతురాలివే" అంది.

తులసి స్థాణువులా నిలబడిపోయింది అప్పటికే భార్యా, ముగ్గురు పిల్లలు వున్న నరహరి తులసితో వైభవంగా మూడు రాత్రులు గడిపేసి అక్కడి నుండి కదిలాడు.

* * *

చిగురువేసిన కరివేపమొక్కకి బోదెచేసి నీళ్ళు పోస్తుంటే తులసికి ఒక్కసారి కళ్ళు తిరిగాయి. కడుపులో తిప్పింది వాంతిచేసుకుంది అత్తగారి ముఖం దీపంలా వెలిగింది. తులసి మనసు, భూమిలోకి కృంగిపోయింది

అమ్మలక్కలు తులసి బుగ్గలు పుణికారు.

"అబ్బో! గడుసుపిల్లే! వెర్రివాడనుకున్న వాడ్ని తండ్రినిచేసింది' అన్నారు కొందరు.

కొందరైతే తులసి చెవిలో బూతులే మాట్లాడి ఎకసెక్కాలాడారు మొత్తానికందరూ చివరికన్నమాట ఒక్కటే 'తులసి చాలా అదృష్టవంతురాలు' అని

కడుపులో శిశువు పెరుగుతున్నకొద్దీ తులసిలో క్రమేపీ ధైర్యం కూడుకోసాగింది తన మొగుడు ఎందుకూ పనికిరానివా డనే విషయం రూఢీ అయింది. అయితే తన కడుపులో వున్న ఈ బిడ్డ ఈ వంశాంకురం ఈ ఆస్తికి వారసుడు అనే ఊహ ఆమెకి చిత్రంగా వుండేది.

క్రమేపీ తులసి ఆలోచనలో మార్పు రావడం మొదలైంది. నిస్సారమైన తన జీవితంలో తన కంటూ ఒక నలుసుని ప్రసాదించిన నరహరి మీద ఆమె కొక కృతజ్ఞతాభావం కలిగింది. ఆ క్షణం నుండి ఆమె నరహరి కోసం తెలియకుండానే ఎదురుచూసింది. కానీ నరహరి మళ్ళీ ఎప్పుడూ అక్కడికి రాలేదు.

తులసి పండు లాంటి కొడుకుని కంది. చుట్టుపక్కలవాళ్ళు కుర్రాడు వెర్రిపిల్లాడు పుడతాడేమోనని భయపడ్డారు. కానీ తులసి కా భయంలేదు. సంఘాన్ని మోసగించగలిగినా, ప్రకృతిని మోసగించలేం అని తులసికి బాగా తెలుసు

* * *



## కమల హాసన్

## జాగరూకత

కమలహాసన్ నటించిన "పేర్ సొల్లుమ్ పిళ్ళై, సత్య, శూర సంహారం, ఉన్నాల్ ముడియుం తంబి" చిత్రాలు ఆశించినంత విజయం సాధించలేకపోవటంతో, తాను నటించే చిత్రాల కథల పట్ల ఎంతో జాగరూకత వహిస్తున్నాడు తన సొంత చిత్రం "అపూర్వ సహోదర్ గళ్"లో షూట్ చేసిన కొన్ని వేల అడుగుల ఫిలిమ్‌ను మూల పారవేయించేశాడు శివాజీ ప్రొడక్షన్స్ "వెట్రి విషా" (విజయోత్సవం)లో ఈయన, శివాజీ గణేశన్ కొడుకు ప్రభు హీరోలు. ఆ చిత్రం షూటింగ్ కొంత జరిగాక కథలో కొన్ని అవసరమైన మార్పులు చేయించాడు. రచయిత పంజు అరుణాచలం చిత్రాన్ని ఎస్ పి. ముత్తురామన్ చేత డైరెక్ట్ చేయించాలని ముందు అనుకున్నారు. కాని, ఇప్పుడు సింగీతం శ్రీనివాసరావుని సిఫారస్ చేశాడు కమల్ "అపూర్వ సహోదరగళ్ చిత్రానికి క్రేజీ మోహన్ స్థానే ఇప్పుడు పంజు అరుణాచలం సంభాషణల కర్తగా నియమింప బడ్డాడు. (జి. వి. జి.)


# ఆంధ్రసచిత్ర వారపత్రిక

# ఉగాది సంచిక!

ఏప్రిల్ 7వ తేదీగల ఆంధ్రపత్రిక (వీక్లీ) ఉగాది ప్రత్యేక సంచికగా వెలువడుతుంది! దీనికి రచనలు పంపే వారు, ఫొటో ఫీచర్‌లు వగైరా పంపేవారు ఫిబ్రవరి 25వ తేదీలోగా పంపాలి. రచనలతో సొంత చిరునామాగల తగినన్ని స్టాంపులు అతికించిన కవరు జత చేయడం మంచిది!- కవరు మీద ఉగాది సంచిక, ఆంధ్రసచిత్ర వారపత్రిక అని వ్రాయడం మరువకండి-

-సం.

అత్తగారుపోయిన ఆరు నెలలకి ఒకరోజు అతి సాధారణమైన జ్వరం వచ్చి బసవయ్య పోయాడు. తులసి కుంగిపోయింది. ప్రాణమున్న బండరాలా బతికినా బసవయ్యని తులసి ఏనాడూ ద్వేషించలేదు.

ఆనాటినుండి కొడుకే ప్రపంచంగా, ప్రాణంగా బ్రతకటం మొదలెట్టింది. రాఘవ బుద్ధిగా చదువుకుని పెరిగాడు.

ఊరు బాగా మారిపోయింది. పట్నణవాస పోకడలు నాలుగువైపులా పరచుకున్నాయి. పాతబడిన లంకంత కొంపలో మూడొంతులు అమ్మేసి ముచ్చటైన డాబా కట్టుకుని సుఖంగా వుందామని రాఘవ ఆలోచనచేశాడు. తులసి సరే అంది

తాతలనాటి ఆస్తి అమ్మకానికి ఎక్కడెక్కడ సంతకాలు కావల్సినా అక్కడక్కడ పెట్టి సర్వహక్కులతో కొడుక్కి రాసేసింది తులసమ్మ రాఘవ తల్లిని పువ్వుల్లో పెట్టి చూసుకుంటున్నాడు అందమైన కల్యాణిని కోడలుగా తెచ్చుకుంది తులసమ్మ.

రాఘవ పెళ్ళయి ఇరవై రోజు లైంది ఆ రోజు ఎద్దు కుమ్మేసిన కొడుకుని ఊరువాళ్ళు యిల్లు చేరిస్తే తులసి కొయ్యబారిపోయింది.

* * *

మతిలేనిదానిలా మంచంపట్టివున్న తులసమ్మకి పిడుగులాంటి వార్త తెలిసింది

రాఘవ పేరున వున్న ఆస్తి మొత్తం కోడలు కల్యాణికే చెందుతుందని తెలిసి మరీ పిచ్చిదైంది కొడుకు యిష్టానికి అన్ని సంతకాలూ పెట్టేసింది అందుకనామె కా ఆస్తిమీద హక్కేమీలేదు.

ఆ తర్వాత కోడలు కల్యాణి అత్తగారి కంట మరి పడలేదు. సమస్తమూ ఆమె అన్నగారే నిర్వహించాడు. ఊళ్ళో పెద్దమనుషులు కలగచేసుకుని ఉత్తరవైపు గుమ్మానికి అనుకున్న ఇరవై చదరపు అడుగుల స్థలంలో పది అడుగుల పెంకుల వసారా ఆమె తలదాచుకుందుకి నిర్ణయించారు ఆ మిగిలిన పది అడుగుల స్థలంలో ఈ కరివేపచెట్టు దక్కింది క్షణాలమీద సామానంతా అన్యాయంగా తరలించుకుని, కొంప అమ్మేసి డబ్బుచేసుకుని కోడలు తరపువాళ్ళు వెళ్ళిపోతుంటే తులసమ్మకి బాధేం తెలియలేదు రాయిలా వుండిపోయింది. ప్రాణంలో ప్రాణంగా మసలిన కొడుకు పోవడమే ఆమెకి అర్థమయిన విషయం.

అప్పుడు రావులమ్మంది 'ఈ కాస్త జాగాలోనైనా నీకు ఈ కరివేపచేట్టు రావడం నీ అదృష్టం. దీని ఆకు మూడు రోజుల కొకసారి అమ్మినా అయిదు రూపాయలొస్తాయి ఉన్నంతలో నువ్వు అదృష్టవంతురాలవే

* * *

తులసమ్మకి మగత కమ్మేసింది లేవాలని వుంది. లేచే ఓపికలేదు. తనకేం జరుగుతుందో తెలీదు కానీ ఏ నాటివో జ్ఞాపకాల చక్రం గిర్రున తిరుగుతోంది తులసమ్మకి ఎక్కిళ్ళు మొదలయ్యాయి ఇంట్లో ఎవ్వరూలేరు.

మీదమీదకొచ్చి ఎద్దు కొమ్ములతో కొడుకుని కుమ్మేస్తున్న దృశ్యం ఆమె కళ్ళముందు కదిలికదిలి నిలిచిపోయింది

అప్పుడే రావులమ్మ తలుపుతోసుకుని లోపలికొచ్చింది తులసమ్మని పిలిచి ఆమె పలకకపోయేసరికి దగ్గరకొచ్చి చూసింది. గజగజలాడిపోయింది ఏడుపు గుండెలో గుబగుబలాడిపోయింది బయటకి పరిగెత్తి నలుగుర్నీ చూసింది.

అక్కడే వున్న టీ కుర్రాడు పరుగెట్టుకొచ్చి "ఈ మామ్మ గా రెంత అదృష్టవంతురాలో, అరగంట క్రితం నా దగ్గర టీ కూడా తాగింది. భలే సులువుగా పోయింది ప్రాణం అన్నాడు ఆరిందాలా.

తులసమ్మ అడుగూబడుగూ అదృష్టం అందరూ పొగిడినవారే ఆ అదృష్టం అనే అగాధంలో ఎంత విషాదం! ●


పైవారమే ప్రారంభం!

"ఛీ! వెధవ జన్మ యింతకన్నా చావటం మేలు!" అన్నది కూతురు మున్నీ.

"ఏం ఎందుకని?" తల్లి మైథిలి ప్రశ్న.

"నీ క్యారక్టర్ మంచిది కాదని నువ్వు నాన్నని వదిలేశావని.... గోపీ వాళ్ల నాన్నగారన్నారు.... -ఛీ"

"కాని మున్నీ ఒక్క వ్రేలు ఎదుటి వారి నెత్తి చూపితే మూడు వ్రేళ్లు మన వేపు చూస్తాయని తెలియని వాళ్లమ్మా వాళ్లు!" అన్నది మైథిలి!

"నస్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అంటూ యింకా సీతమ్మలాగ అగ్ని పరీక్షలకి ఆత్మ వంచనలకి గురి కావాలా? స్త్రీ

"మైథిలి" కథ తిరిగిన "మలుపులు" 'మున్నీ' లాంటి ఈతరం అమ్మాయిలకి వార్నింగ్‌బెల్స్!

ఆద్యంతం వాస్తవికత ఉత్కంఠత తొణికిసలాడే "మైథిలి" సీరియల్... అందరినీ ఊపిరి బిగబట్టించి చదివిస్తుంది!!